## రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు
8125972476

క్విక్ టుడే



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476

మల్కాజిగిరి | సంపుటి : 2 | సంచిక 169 | శనివారం 22 ఫిబ్రవరి 2025 | వెల : 3 రూ/.. | పేజీలు - 8




## గంగూలీకి త్రుటిలో తప్పిన ప్రమాదం

దుర్గాపూర్ ఎక్స్‌ప్రెస్ వేపై కారు యాక్సిడెంట్

2



# సవాల్‌కు సిద్ధమా?

## కేసీఆర్, మోదీ, కాంగ్రెస్ పాలనపై చర్చిద్దాం రండి



- దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి
- కేసీఆర్, కిషన్ రెడ్డిలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్
- పాలమూరు ప్రాజెక్టులను ఎండబెట్టిన ఘనత కేసీఆర్‌దే
- జిల్లా అభివృద్ధి కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తా
- మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు ఖరారు
- నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

**నారాయణపేట, ఫిబ్రవరి21 ( క్విక్ టుడే న్యూస్):** పదేళ్ల బీఆర్ఎస్ పాలన ..11 ఏళ్లు మోదీ పాలన.. ఏడాది కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సిఎం రేంవత్ అన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి చర్చకు రావాలని అన్నారు.చర్చలో తాను ఓడితే ముక్కు నేలకు రాస్తానని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలకు ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.ప్రజాపాలన బాగలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యగాలు ఇచ్చాం. .21 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశామని చెప్పారు. పరిశ్రమలు ,ప్రాజెక్టులు రాకుండా బీఆర్ఎస్,బీజేపీ అడ్డుకుంటుందని మండిపడ్డారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత మక్తల్, నారాయణపేట్ ,కొడంగల్ ప్రాజెక్టులను మొదలు పెట్టానన్నారు. కేసీఆర్ గట్టిగా కొడతానంటున్నావ్.. గట్టిగా కొట్టడానికి అది ఫుల్లా.. ఆఫా.. కొట్టాలనుకుంటే ముందుగా మీ బిడ్డను ,కొడుకును, అల్లుడిని కొట్టు..మమ్మల్ని కొడితే మా కార్యకర్తలు ఊరుకుంటారా? ఇచ్చిన హామీలను ఐదేళ్లలో పూర్తి చేసే బాద్యత నాదే అని రేవంత్ అన్నారు. గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మిగతా 2లో

## మహిళలను కోటీశ్వరులను చేస్తాం

నియోజకవర్గానికో పెట్రోల్ బంక్ కేటాయిస్తాం

ఏటా రెండు చీరలు పంపిణీ చేస్తాం

నారాయణపేట జిల్లా పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి

2

## నీటి తరలింపును ఆపండి

### ఇప్పటికే వాటాకు మించి వినియోగించిన ఏపీ

### ఇకముందు వాడకుండా నిలువరించండి

### కృష్ణా బోర్డును కోరిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్, ఫిబ్రవరి21 ( క్విక్ టుడే న్యూస్):** ఇప్పటికే వాటాకు మించి నీటిని ఉపయోగించుకున్న ఆంధ్రప్రదేశ్.. శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయం నుంచి నీరు తీసుకోకుండా నిలువరించాలని కృష్ణానదీ యాజమాన్య బోర్డును తెలంగాణ ప్రభుత్వం మరోమారు కోరింది. శుక్రవారం తలపెట్టిన బోర్డు ప్రత్యేక సమావేశం వాయిదా పడిన తరుణంలో తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ కుమార్, నాగార్జున సాగర్ చీఫ్ ఇంజినీర్ అజయ్ కుమార్.. జలసౌధలో కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్‌ను కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రాహుల్ బొజ్జా.. బోర్డుకు లిఖితపూర్వకంగా లేఖ అందించారు. ఏపీ ఇప్పటికే వాటాకు మించి నీటిని వాడుకొందన్న తెలంగాణ అధికారులు.. ఇక నుంచి ఉమ్మడి జలాశయాల నుంచి ఏపీ నీటిని తీసుకోరాదని తెలిపారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి ఏపీ నీటిని తీసుకోకుండా నిలువరించాలని డిమాండ్ మిగతా 2లో



## భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలి

### హైకోర్టును ఆశ్రయించిన కేసీఆర్, హరీశ్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి21 ( క్విక్ టుడే న్యూస్):** మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో భారాస అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. రాజలింగ మూర్తి ఫిర్యాదు మేరకు భూపాలపల్లి కోర్టు విచారణకు స్వీకరించి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. భూపాలపల్లి జిల్లా కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని కోరుతూ కేసీఆర్, హరీశ్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. విచారణ సందర్భంగా కేసీఆర్, హరీశ్‌రావు తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ జిల్లా కోర్టుకు విచారణార్హత లేకున్నా ఉత్తర్వులు జారీచేసినట్లు చెప్పారు. భూపాలపల్లి జిల్లా కోర్టులో ఫిర్యాదు చేసిన రాజలింగమూర్తి మృతి చెందినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మీడియా ద్వారా తనకు ఈ విషయం తెలిసిందని న్యాయమూర్తి చెప్పారు. ఫిర్యాదు చేసిన వ్యక్తి మృతిచెందితే ఈ పిటిషన్‌పై ఎలా విచారణ చేపడతామని ప్రశ్నించారు. ఫిర్యాదుదారు మృతి చెందినా విచారణ కొనసాగించాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోరారు. ఈ మేరకు సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులు ఉన్నాయన్నారు. వాదనలు వినిపించేందుకు గడువు ఇవ్వాలని కోరారు. అనంతరం తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేశారు.

## బీజేపీ అభ్యర్థుల విజయం తథ్యం

పదేళ్లపాటు తెలంగాణను దోచకున్న కేసీఆర్

ఆయన కుటుంబమే బంగారు మయం

మార్పు తెస్తానని హామీలిచ్చిన రేవంత్ అమలులో విఫలం

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే విజయమన్న కిషన్ రెడ్డి



**మెదక్, ఫిబ్రవరి21 ( క్విక్ టుడే న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయం తథ్యమని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. బిజెపి మాత్రమే తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. పదేళ్లపాటు తెలంగాణను కేసీఆర్ కుటుంబమంతా దోచుకుందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా చేసుకున్నారని మిగతా 2లో




## ఢిల్లీలో 98వ అఖిల భారత మరాఠి సాహిత్య సమ్మేళనం

### పవార్‌కు చేయి అందించి.. మంచినీళ్లు ఇచ్చిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి21:** దేశ రాజధాని దిల్లీలో జరుగుతున్న 98వ అఖిల భారత మరాఠీ సాహిత్య సమ్మేళనంలో ఆసక్తికర ఘటన జరిగింది. విజ్ఞాన్ భవన్ వేదికగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ నడుమ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. శరద్ పవార్ కుర్చీలో కూర్చోవడానికి మోదీ సాయం చేయడంతో పాటు, తన చేతితో స్వయంగా గ్లాసులో నీళ్లు నింపి పవార్‌కు అందించారు. దీంతో అక్కడున్న వారంతా చప్పట్లతో హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర మిగతా 2లో

## రుణమాఫీపై కాంగ్రెస్ కట్టుకథలు

గాంధీభవన్ దాకా వచ్చిన వారు మీఇంటికీ వస్తారు

ఆరు గ్యారెంటీలపై ఇంకా నిలదీస్తారు

మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



3

## ఆప్కో, కోఆపెక్స్ సంస్థల మధ్య అవగాహన

రూ.9.20 కోట్ల మేర వస్త్రాల విక్రయానికి ఎంవోయూ

తమిళనాడు మంత్రి సమక్షంలో మంత్రి సవిత ఒప్పందం



3

## అధికార మహాయుతి కూటమిలో విభేదాలు

తన పపవరేంటో అందరికీ తెలుసు

డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే కీలక వ్యాఖ్యలు



3

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

శనివారం 22 ఫిబ్రవరి 2025 quicktodaynews.com



తరువాయి పేజీ..



## సవాల్‌కు సిద్ధమా?



ఆయన మాట్లాడారు. 'పదేళ్ల పాటు ఏ గ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించింది. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు. అంతకు ముందు ఎంపీగా గెలిపిస్తే.. ఏ నాడూ పాలమూరు గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించలేదు. తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా ఈ జిల్లాకు న్యాయం జరగలేదు. గతంలో కొందరు సీఎంలు పాలమూరు పేరు చెప్పి రాజకీయం చేశారు కానీ, జిల్లాకు చేసిందేమీ లేదు. భీమ, నె`టటెంపాడు, కోయిల్‌సాగర్, సంగంబండం, కల్వకుర్తి ప్రాజెక్టుల పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదు. పదేళ్లలో పాలమూరు`రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఇవాళ చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదు. వైఎస్ఆర్, జగన్ పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించుకుపోతుంటే కేసీఆర్ నోరెత్తలేదు. నా మీద పగతో మక్తల్`నారాయణపేట`కొడంగల్ ప్రాజెక్టును పక్కన పడేశారు. ప్రజా పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు, 12 ఏళ్ల నుంచి మోదీ ప్రధానిగా ఉన్నారు, 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే ముఖ్యమంత్రిగా నేను సిద్ధం. గత పదేళ్ల పాలనపై చర్చిద్దాం.. చర్చలో ఓడితే ముక్కు నేలకు రాస్తా. పదేళ్లలో ఏమీ చేయని వాళ్లు ఏడాదిలోనే కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్నారు. పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్రమలను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారు. మోసగాళ్ల మాటలు విని భూసేకరణను అడ్డుకోవద్దు. భూమి కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇచ్చి న్యాయం చేసే బాధ్యత నాదని సీఎం అన్నారు. ఇకపోతే ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం ఎన్ని వేల కోట్లయినా ఖర్చుచేస్తానన్నారు. నారాయణపేట జిల్లా అప్పకపల్లిలో మెడికల్ కాలేజీ,హాస్టల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్..70 ఏండ్ల తర్వాత మహబూబ్ నగర్ జిల్లా వ్యక్తికి సీఎం అయ్యే అవకాశం వచ్చింది. జిల్లా అభివృద్ధి కోసం చేయాల్సినవన్నీ చేస్తా. నా జిల్లా అభివృద్ధి కోసం ఎన్నివేల కోట్ల రూపాయలైనా రాష్ట్ర బడ్జెట్లో కేటాయిస్తా. జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటా. ఇక్కడి మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు పెట్టాలని అదేశిస్తున్నా అని రేవంత్ అన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే పర్ణికా ఓ డాక్టర్ కావడం ఇక్కడి మెడికోల అదృష్టమన్నారు. మీ అవసరాలు ఎంఎల్ఏ కు చెప్పాల్సిన పనిలేదు. ఈ వృత్తి ఓ మానవీయ దృక్పథంతో చేయాల్సిన పని. ఇక్కడి పారా మెడికల్ సిబ్బందికి మిడిల్ ఈస్ట్ లో చాలా డిమాండ్ ఉంది.. ఆ కోవలో కూడా మీ ఉపాధి కోసం ప్రభుత్వం ఆలోచిస్తుంది. జీవితంలో ఇది చాలా కీలక సమయం.. మీరు వినియోగించుకుని చదువులో రాణించాలి. పేదలకు నాణ్యమైన వైద్యంఅందాలి. మారుమూల గ్రామాల పేదలకు వైద్య సేవలందిస్తాం. టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ లేకుండా గొప్ప డాక్టర్లు కాలేరు. అద్దాల మేడలు అభివృద్ధి కాదని అంబేద్కర్ చెప్పారు. మెడికల్ కాలేజీలకు నిధుల లోటు రానివ్వం అని రేవంత్ అన్నారు.

## నీటి తరలింపును ఆపండి

చేశారు. మే నెల వరకు తెలంగాణకు 107 టీఎంసీల నీరు ఇవ్వాలని బోర్డుకు ఇండెంట్ ఇచ్చారు. ఇవాళ జరగాల్సిన ప్రత్యేక సమావేశాన్ని సోమవారానికి వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ కోరినందున, ఆ రోజు సమావేశంలో చర్చించే వరకు శ్రీశైలం, సాగర్ నుంచి ఏపీ నీటిని తీసుకోకుండా చూడాలని తెలంగాణ అధికారులు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పదేపదే విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ బోర్డు తగిన విధంగా స్పందించడం లేదని తెలంగాణ అధికారులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. కేంద్ర మంత్రి నుంచి ఆదేశాలు వచ్చినప్పటికీ అమలు చేయడం లేదని వ్యాఖ్యానించినట్లు సమాచారం.

## ఢిల్లీలో 98వ అఖిల భారత మరాఠీ సాహిత్య సమ్మేళనం




ఫడణవీస్ పాల్గొన్నారు. మరాఠీ భాషకు కొన్ని నెలల క్రితం కేంద్రం శాస్త్రీయ భాష హోదా కల్పించింది. ఈ నేపథ్యంలో దాదాపు 71 ఏళ్ల తర్వాత దిల్లీ వేదికగా రెండోసారి ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. తొలిసారి జవహర్‌లాల్ నెహ్రూ దిల్లీలో మరాఠా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా శరద్ పవార్.. మోదీని ప్రశంసించారు. కార్యక్రమానికి ఆహ్వానించినప్పుడు వెంటనే కాదనకుండా అంగీకరించారని తెలిపారు. మరాఠీకి ఉన్నత భాష హోదా ఇవ్వడంలో ప్రధాని మోదీ పాత్ర కీలకం అంటూ కొనియాడారు. తన ప్రసంగం ముగించుకుని వచ్చి కుర్చీలో కూర్చొనే క్రమంలో ఈ అరుదైన సన్నివేశం చోటు చేసుకుంది.

# మహిళలను కోటీశ్వరులను చేస్తాం

### నియోజకవర్గానికో పెట్రోల్ బంక్ కేటాయిస్తాం

### ఏటా రెండు చీరలు పంపిణీ చేస్తాం

### నారాయణపేట జిల్లా పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి



**నారాయణపేట,ఫిబ్రవరి21(ఆర్ఎన్ఎ):** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ ఆలోచనగా చెప్పారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. నారాయణపేటలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలోని పెట్రోల్ బంక్‌ను రేవంత్ ప్రారంభించారు. మహిళలో ముఖాముఖీ మాట్లాడిన రేవంత్.. కోటి మంది మహిళలను మహిళా సంఘాల్లో చేర్చుతామని చెప్పారు. ఇందిరా మహిళా శక్తిలో 67 లక్షల మంది ఉన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం. 1000 మెగావాట్ల సోలార్ పవర్ ను మహిళా సంఘాలకు అప్పగించాం. మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం. శిల్పారామం పక్కనే పెద్ద వ్యాపార కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత ఎదగాలి. గత ప్రభుత్వం మహిళా సంఘాలను పట్టించుకోలె. 1000 కోట్లతో మహిళా సమాఖ్య సభ్యులకు చీరలు ఇస్తాం. మహిళలు ఆత్మగౌరవంతో బతకాలనే ఏడాదిలో రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. గత ప్రభుత్వం మామూలు చీరలు ఇచ్చేది..మేం నాణ్యమైన చీరలు ఇస్తాం అని రేవంత్ అన్నారు. రాష్ట్ర,కేంద్రం ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉండాలి. ఎన్నికలప్పుడే రాజకీయాలు..మిగతా టైంలో అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలన్నారు. నియోజకవర్గానికి ఒక్కమహిళా సమాఖ్యకు పెట్రోల్ బంక్ ఇస్తాం అన్నారు. కోటి మంది మహిళలతో ఓఆర్ఆర్ దగ్గర భారీ ప్రదర్శన చేద్దాం రండి అని రేవంత్ పిలుపునిచ్చారు. మహిళా సమాఖ్య సభ్యులకు ఏడాదికి రెండు చీరలు అందజేస్తామని ప్రకటించారు. నారాయణపేట జిల్లా పర్యటనలో భాగంగా అప్పక్‌పల్లెలో మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్‌ను సీఎం ప్రారంభించారు. అనంతరం మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా మహిళా సమాఖ్యలో మొత్తం 67లక్షల మంది ఉన్నారు. ఈ సభ్యులకు ఇకపై రూ. 1000 కోట్ల ఖర్చుతో ఏడాదికి రెండు మంచి చీరలు ఇస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. శిల్పారామం వద్ద మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుకునేందుకు ఏర్పాట్లు చేశాం. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంటును మహిళలు నిర్వహించబోతున్నారు. తొలుత ప్రతి జిల్లాలో ఒక చోట ప్రభుత్వ భూముల్లో మహిళా సమాఖ్యలకు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తాం. ఆ తర్వాత అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక్కటైనా ఉండేలా చర్యలు తీసుకుంటాం. గ్రామాల్లో స్కూళ్ల నిర్వహణ బాగుండేలా మహిళలు చర్యలు తీసుకోవాలి. ఉపాధ్యాయులు లేకపోయినా, వసతులు సరిగా లేకపోయినా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లండి. నిధులు నేనిస్తా.. నిర్వహణ మీ చేతుల్లో ఉంటుంది. నిధులు ఇచ్చినా నిర్వహణ బాగాలేకపోతే ప్రయోజనం ఉండదు. గుడిని ఎంత పవిత్రంగా నిర్వహిస్తున్నామో బడి కూడా అలాగే నిర్వహించాలని రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి, జూపల్లి, సీతక్క, దామోదర రాజనర్సింహ, సిఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.





# బీజేపీ అభ్యర్థుల విజయం తథ్యం



విమర్శించారు. రాష్ట్రంలో మార్పు తెస్తామని చెప్పి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చినా,ఆచరణలో అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి.. ప్రకటనలు ఫస్ట్ పేజీల్లో ఉన్నాయి.. పనులు మాత్రం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. మంత్రుల్లో సఖ్యత లేదని చెప్పారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు రానుందని జోస్యం చెప్పారు. శుక్రవారం మెదక్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ మాత్రమే అన్ని స్థానాలకు పోటీచేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ భవిష్యత్‌కు ఎమ్మెల్సీ ఎన్నికలు దిశానిర్దేశం చేసేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అన్నివర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని ఆరోపించారు. రేవంత్ ఇచ్చిన ఏ ఒక్క హామీని ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని.. మిగిలిన యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం చేతులు ఎత్తేసిందని మండిపడ్డారు. ప్రతి దళిత కుటుంబానికి రూ 12లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచారని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దివాళా తీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఐదు డీఏలపై రేవంత్ ఎందుకు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వడం లేదని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పోయి రేవంత్ వచ్చిన కూడా ప్రజల బతుకులు మారడం లేదని చెప్పారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్నచోట అభివృద్ధి వేగంగా జరుగుతోందని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పాలిత రాష్టాల్లో అవినీతికి పెద్దపీట వేశారని ఆరోపించారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్న రాష్టాల్లో మంచి పాలన జరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో మంచి పాలన రావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత అన్ని వర్గాల సమస్యలపై ఉద్యమిస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

### గంగూలీకి త్రుటిలో

# తప్పిన ప్రమాదం

### దుర్గాపూర్ ఎక్స్‌ప్రెస్ వేపై కారు ప్రమాదం

టీమ్ఇండియా మాజీ ప్లేయర్, బీసీసీఐ మాజీ చీఫ్ సౌరభ్ గంగూలీకి త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. గురువారం రాత్రి ఆయన బుర్ద్వాన్ వెళ్తుండగా, దుర్గాపూర్ ఎక్స్‌ప్రెస్ వేపై ఆయన కారు ప్రమాదానికి గురైంది. అయితే ఈ ప్రమాదంలో గంగూలీకి ఎలాంటి గాయాలు కాలేదు. ఆయన సురక్షితంగా బయటపడ్డారు. అయితే ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఓ ఈవెంట్?కు హాజరయ్యేందుకు గంగూలీ బుర్ద్వాన్? వెళ్తున్నారు. హైవేపై ఆయన ప్రయాణిస్తున్న ఈ క్రమంలో ఓ ట్రక్కు అడ్డు రావడం వల్ల ఆయన సడెన్ బ్రేకులు వేయాల్సి వచ్చింది. దీంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ క్రమంలోనే వెనుక నుంచి వస్తున్న వాహనాలు ఒకదానికొకటి ఢీ కొడుతూ గంగూలీ కారును బలంగా తాకాయి. అదృష్టవశాత్తూ కారులో ఉన్న వారెవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. కానీ, కారు తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రమాదం జరిగిన సమయంలో వర్షం కురిసినట్లు తెలిసింది.

## శ్రీవారి భక్తులకు దళారుల బురిడీ

**తిరుమల, ఫిబ్రవరి 20 (క్విక్ టు డే న్యూస్):**

వీఐపీ బ్రేక్ దర్శనం కల్పిస్తామని.. రూ.300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శనానికి టిక్కెట్లు కొనుగోలు చేశామని చెబుతూ దళారులు శ్రీవారి భక్తులను బురిడీ కొట్టించారు. బ్రేక్ దర్శనం టికెట్లను ముందుగానే కొనుగోలు చేసినట్లు.. పుణెకు చెందిన భక్తుడు ప్రకాశ్, విష్ణువర్ధన్‌ను చంద్రలేఖ గోపాల్ అనే దళారి మోసం చేశాడు. బ్రేక్ దర్శన టిక్కెట్ల కోసం ప్రకాష్ వద్ద నుంచి రూ. 70 వేలు తీసుకున్నాడు. వారిని ఎమ్మెల్యే సిఫార్సుపై రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి దళారులు పంపారు. అయితే శ్రీవాణి టికెట్ల పేరుతో తమను మోసం చేశారని భక్తుడు ప్రకాష్ టీటీడీ విజిలెన్స్‌ను ఆశ్రయించాడు. విజిలెన్స్ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. డైక్ టూర్స్ కార్పొరేషన్‌కు చెందిన చంద్రలేఖ గోపాల్, ట్రావెల్ ఏజెంట్ శరవణన్, శరత్‌లపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కృష్ణా యాజమాన్య బోర్డు భేటీ వాయిదా

### ఎపి హాజరకాక పోవడంతో నిర్ణయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 20 (క్విక్ టు డే న్యూస్):**

కృష్ణా నది యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం వాయిదా పడిరది. సమావేశానికి తాము హాజరుకాలేమని, వాయిదా వేయాలని ఏపీ అధికారులు కోరారు. దీంతో సమావేశాన్ని సోమవారానికి బోర్డు వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు సమాచారం అందించామని అధికారులు వెల్లడిరచారు. కాగా, శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి కృష్ణా నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా తరలిస్తున్నదని, వెంటనే అడ్డుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశారు. రెండు ప్రాజెక్టుల పరిధిలో 35 చోట్ల టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో బోర్డు చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన శుక్రవారం మధ్యాహ్నం సమావేశం ఏర్పాటు చేసింది. అయితే ఏపీ విజ్ఞప్తితో సమావేశం వాయిదాపడిరది. అయితే కృష్ణా, గోదావరి జలాలను ఏపీ తరలించుకుపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించిన విషయం తెలసిందే. 666 టీఎంసీలకు గాను ఏపీ ఇప్పటికే 657 టీఎంసీలను వినియోగించుకున్నదని, తెలంగాణకు 343 టీఎంసీలకు గాను 220 టీఎంసీలు మాత్రమే వినియోగించుకోవడం ప్రభుత్వ అసమర్థతేనని మండిపడ్డారు. ఇప్పటికైనా సర్కారు కండ్లు తెరిచి రైతుల పంటలు కాపాడలంటే తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు నీటి విడుదలను వెంటనే బంద్ చేయించాలని డిమాండ్ చేశారు.

## పోటీ నుంచి తప్పకున్న బిఆర్ఎస్

### జీహెచ్ఎంసీ స్టాండిరగ్ కమిటీ ఏకగ్రీవం

**హైదరాబాద్, ఫిబ్రవరి 20 (క్విక్ టు డే న్యూస్):**




జీహెచ్ఎంసీ స్టాండిరగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో స్టాండిరగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. బలం లేకపోవడంతో స్టాండిరగ్ కమిటీ ఎన్నికలకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. జీహెచ్ఎంసీ స్టాండిరగ్ కమిటీలో 15 మంది సభ్యులకు గాను 17 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎఐఎంఐ నుంచి 8 మంది, కాంగ్రెస్ నుంచి ఏడుగురు, బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు తమ నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు. దీంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. 15 మంది స్టాండిరగ్ కమిటీలో ఎంఐఎం నుంచి 8, కాంగ్రెస్ నుంచి 7 సభ్యులు ఉండనున్నారు.గతంలో బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ వేయగా....అధిష్టానం ఆదేశంతో నామినేషన్లు విత్ డ్రా చేసుకున్నారు. గత పదేళ్లుగా స్టాండిరగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అవుతూ వస్తున్నాయి. అలాగే గత పదేళ్లలో తొలిసారి కాంగ్రెస్ కార్పొరేటర్లు స్టాండిరగ్ కమిటీలో చోటు దక్కించు కున్నారు. ªాగా.. జీహెచ్ఎంసీలో మొత్తం 150 మంది కార్పొరేటర్లు ఉంటే అందులో 15 మంది స్టాండిరగ్ కమిటీ సభ్యులను ప్రతీ ఏడాది ఎన్నుకోవడం జరుగుతుంది. జీహెచ్ఎంసీలో పాలనా పరంగా, కొత్త ప్రాజెక్టలకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలని అనుకున్నా మేయర్, డిప్యూటీ మేయర్ అనంతరం ఈ 15 మంది స్టాండిరగ్ కమిటీ సభ్యులు ఎంతో కీలకం. గడిచిన పదేళ్ల వ్యవధిలో ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ స్టాండిరగ్ కమిటీ ఎన్నికలు జరగలేదు. ప్రతీసారి కూడా ఎన్నికలు ఏకగ్రీవంగా జరుగుతూనే ఉంది. ఈ సారి కూడా సంఖ్యాబలం లేకపోవడంతో బీఆర్ఎస్ కార్పొరేటర్లు తప్పుకోవడంతో స్టాండిరగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది.

## రుణమాఫీపై కాంగ్రెస్ కట్టుకథలు

### గాంధీభవన్ దాకా వచ్చిన వారు మీ ఇంటికీ వస్తారు

### ఆరు గ్యారెంటీలపై ఇంకా నిలదీస్తారు

### మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 20 (క్విక్ టు డే న్యూస్):**

అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలు నిలదీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇప్పటికీ చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదని, రైతుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు. గాంధీ భవన్ వద్ద ధర్నాకు దిగిన రైతు విషయంలో హరీశ్‌రావు స్పందించారు. అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. మిమ్మల్ని నిలదీసేందుకు తుంగతుర్తి నుంచి గాంధీ భవన్ దాకా వచ్చిన రైతు తోట యాదగిరి గారికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. మీరిచ్చిన ఆరు గ్యారెంటీలు ఎన్నికల గారడీనేనని, 420 హామీల అమలు వట్టి బూటకమేనని తెలంగాణ ప్రజలు తక్కువ సమయంలోనే తెలుసుకున్నరు. మిమ్మల్ని నిలదీసేందుకు ఒక్కొక్కరిగా గాంధీ భవన్‌కు చేరకముందే పాపపరిహారం చేసుకోండి. రైతులు, మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు, ఉద్యోగులకు.. అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోండి అని రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సూచించారు. ఈరోజు గాంధీ భవన్ దాకా వచ్చిన వారు, రేపో మాపో మీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ దాక వస్తరు. ప్యాలెస్ పాలన వదిలి ప్రజా పాలన కొనసాగించు. ఏడు పదుల వయస్సులో రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ తిరిగిండు, అధికారులను వేడుకున్నడు. అయినా వెనకడుగు వేయకుండా గాంధీ భవన్ దాకా వచ్చి పోరాటం చేస్తున్న రైతు యాదగిరి పట్టుదలకు అభినందనలు. ఇదే స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలు మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాలని, హామీలు అమలు చేసే దాకా కొట్లాడాలని బీఆర్ఎస్ పక్షాన పిలుపునిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ఆప్కో, కోఆప్టెక్స్ సంస్థల మధ్య అవగాహన

### రూ.9.20 కోట్ల మేర వస్త్రాల విక్రయానికి ఎంవోయూ

### తమిళనాడు మంత్రి సమక్షంలో మంత్రి సవిత ఒప్పందం





**విజయవాడ, ఫిబ్రవరి 20 (క్విక్ టు డే న్యూస్):**

చేనేత వస్త్రాల విక్రయానికి ఆంధ్రప్రదేశ్, తమిళ నాడుకు చెందిన ఆప్కో, కో ఆప్టెక్స్ సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది రూ.9.20 కోట్ల మేర వస్త్రాలు విక్రయాలు చేయాలని ఆప్కో, కో ఆప్టెక్స్ నిర్ణయించాయి. ఈ మేరకు విజయవాడలో బయ్యర్, సెల్లార్ మీట్‌లో రెండు రాష్ట్రాల చేనేత, జౌళి శాఖల మంత్రులు ఎస్.సవిత, ఆర్.గాంధీ సమక్షంలో రెండు సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని చేనేత వస్త్రాలకు మార్కెట్ విస్తరణలో భాగంగా తమిళ నాడుకు చెందిన కో ఆప్టెక్స్‌తో ఆప్కో ఒప్పందం చేసుకుంది.ఈ ఒప్పందంతో తమిళనాడుకు చెందిన చేనేత వస్త్రాలను ఆప్కో సహా ఇతర వ్యాపార సంస్థల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్‌లతో పాటు తమిళనాడు వ్యాప్తంగా ఉన్న పలు వస్త్ర దుకాణాల్లో విక్రయించనున్నారు. త్వరలో మిగిలిన రాష్ట్రాలకు చెందిన చేనేత సంస్థలతోనూ ఒప్పందం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తంగా రాష్ట్రంలోని చేనేత కార్మికులకు 365 రోజులు పని కల్పించే లక్ష్యంలో భాగంగా మరో కీలక ముందుడగు పడిరది. ఆంధ్రప్రదేశ్, తమిళ




నాడుకు చెందిన ఆప్కో, కో ఆప్టెక్స్ ఏజెన్సీలు తమ షోరూమ్‌ల్లో రెండు రాష్ట్రాల చేనేత వస్త్రాలు విక్రయించుకునేలా ఒప్పందం కుదురింది. ఈ ఏడాది రూ.9.20 కోట్ల మేర వస్త్రాలు విక్రయాలు చేయాలని ఆప్కో, కో ఆప్టెక్స్ నిర్ణయించాయి. ఈ మేరకు విజయవాడలో శుక్రవారం జరిగిన బయ్యర్, సెల్లార్ మీట్ లో రెండు రాష్ట్రాల చేనేత, జౌళి శాఖల మంత్రులు ఎస్.సవిత, ఆర్.గాంధీ సమక్షంలో ఆప్కో, కో ఆప్టెక్స్ మధ్య ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని చేనేత కార్మికుల ఆర్థికాభివృద్ధితో పాటు చేనేత ఉత్పత్తులకు విస్తృతమైన మార్కెట్ సదుపాయం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ నగరాల్లో ఆప్కో ఆధ్వర్యంలో చేనేత ఎక్స్ పోలు, ఎగ్జిబిషన్లు నిర్వహిస్తూ వస్తోంది. చేనేత కార్మికులకు నేటి తరం అభిరుచులకు అనుగుణంగా డిజైన్లు, దుస్తుల తయారీపై శిక్షణ ఇస్తూ, తయారైన చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల చేనేత సంస్థలతో కూడా ఒప్పందాలు కుదుర్చుకోవాలని నిర్ణయించింది. ఏపీ, తమిళనాడుకు చెందిన చేనేత,జౌళిశాఖ మంత్రులు సవిత, గాంధీ సమక్షంలో ఆప్కో ఎండీ పావనమూర్తి, కో ఆప్టెక్స్ ఎండీ దీపక్ జాకబ్ ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఈ ఒప్పందంతో తమిళనాడుకు చెందిన చేనేత వస్త్రాలను ఆప్కో సహా ఇతర వ్యాపార సంస్థల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్ లతో పాటు తమిళనాడు వ్యాప్తంగా ఉన్న పలు వస్త్ర దుకాణాల్లో విక్రయించనున్నారు. కో ఆప్టెక్స్, ఆప్కో మధ్య రూ.20 లక్షలు, ట్రిచీ, మదురై, తిరుచెన్ గోడ్ సర్కల్, అరబిందో టైక్స్ టైల్స్ మధ్య రూ.1.25కోట్లు, సాలెమ్ సర్కిల్, శ్రీ సుదర్శన్ సిల్క్ మధ్య రూ.కోటి, ఈరోడ్ సర్కిల్, బళభద్ర నర్సింహామూర్తి సంస్థ మధ్య రూ.50 లక్షల మేర ఒప్పందం కుదిరాయి. వాటితో మరిన్ని ఏపీ, తమిళనాడుకు చెందిన సంస్థల మధ్య ఒప్పందాలు కుదిరియి. త్వరలో మిగిలిన రాష్ట్రాలకు చెందిన చేనేత సంస్థలతోనూ ఒప్పందం చేసుకోడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆప్కో, కో ఆప్టెక్స్ ఒప్పందంతో ఏపీకి చెందిన చేనేత కార్మికులకు ఎంతో లబ్ధి కలుగనుంది. నేతన్నల దగ్గర తయారవుతున్న ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం లభిస్తోంది. కో ఆప్టెక్స్ కు చెందిన చేనేత వస్త్రాలు డబుల్ క్లాత్ బెడ్‌షీట్‌లు (కింగ్ సైజు), టర్కీ టవల్స్ (బ్లీచ్డ్ మరియు డైడ్), డోర్‌మ్యాట్‌లు, ఆరని సిల్క్ చీరలు, పళని టై, డై చీరలను ఆప్కో షో రూమ్ ల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన మంగళగిరి కాటన్, జరీ చీరలు, రాజమండ్రి కాటన్ చీరలు, బందర్ కాటన్ చీరలు, వెంకటగిరి కాటన్ చీరలు, మాధవరం కాటన్ చీరలు, సిల్క్ చీరతో పాటు ఇతర చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్ ల్లో విక్రయిస్తారు. ఏపీతో పాటు తమిళనాడు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న కో ఆప్టెక్స్ షో రూమ్ లో చేనేత వస్త్రాలను విక్రయించుకునే సౌలభ్యం కలుగుతుంది.

# అధికార మహాయుతి కూటమిలో విభేదాలు

### తన పపవరేంటో అందరికీ తెలుసు

### డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే కీలక వ్యాఖ్యలు



**ముంబై,ఫిబ్రవరి21:**

మహారాష్ట్రలోని అధికార మహాయుతి కూటమిలో విభేదాలు తీవ్రమయ్యాయని ఊహాగానాలు వినిపిస్తున్న వేళ డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే కీలక వ్యాఖ్యలు చేశారు. తనను తేలిగ్గా తీసుకోవద్దని హెచ్చరించారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ సమావేశాలకు ఇటీవల దూరంగా ఉంటున్న శిందే.. 2022లో ప్రభుత్వాన్ని పడగొట్టిన విషయాన్ని తాజాగా మరోసారి ప్రస్తావించారు. శిందే హయాంలో ఆమోదించిన ఓ ప్రాజెక్టును ఫడణవీస్ ప్రభుత్వం నిలిపివేసిన నేపథ్యంలో శివేసేన నేత ఈ విధంగా స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది. నేను ఓ సాధారణ పార్టీ కార్యకర్తను. అంతేకాదు బాబాసాహెబ్ అడుగుజాడల్లో నడిచిన వ్యక్తిని. ప్రతి ఒక్కరు దీన్ని అర్థం చేసుకోవాలి. 2022లో అందరూ నన్ను తేలిగ్గా తీసుకున్నప్పుడు.. నాడు అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని పడగొట్టానని మీడియా ముందు ఏక్‌నాథ్ శిందే పేర్కొన్నారు. అనంతరం విధానసభలో చేసిన మొదటి ప్రసంగంలో దేవేంద్ర ఫడణవీస్‌కు 200కంటే ఎక్కువ సీట్లు వస్తాయని చెప్పానని, 232 సీట్లు వచ్చాయన్నారు. అందుకే తనను తేలిగ్గా తీసుకోవద్దని, ఇది ఎవరిని ఉద్దేశించి చెబుతున్నానో వాళ్లు అర్థం చేసుకుంటారని అన్నారు.

మహారాష్ట్రలో భాజపా`శివసేన`ఎన్సీపీల మహాయుతి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా 132 స్థానాల్లో విజయం సాధించగా.. శివసేన 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అయితే, కూటమిలో విభేదాలు వచ్చాయంటూ కొంతకాలంగా వార్తలు వినిపిస్తున్నాయి.ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ సమావేశాలకు డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే హాజరు కావడం లేదని సమాచారం. శిందే వర్గం ఎమ్మెల్యేలకు భద్రతను తొలగించడం తోపాటు సచివాలయంలో వైద్య సహాయ కేంద్రాలను ఇద్దరు వేర్వేరుగా ఏర్పాటు చేసుకోవడం కూడా వీరిమధ్య మరింత దూరాన్ని పెంచినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలపై ఇటీవల స్పందించిన శిందే.. ముఖ్యమంత్రితో ఎటువంటి కోల్డ్ వార్ లేదని, అభివృద్ధిని అడ్డుకునే వారితోనే తన పోరాటమని చెప్పారు. తాజాగా తనను తేలిగ్గా తీసుకోవద్దంటూ ప్రత్యర్థులకు హెచ్చరికలు చేయడం గమనార్హం.

### సజ్జల కుటుంబ సభ్యుల

## భూముల సర్వే

### 55 ఎకరాల వరకు ప్రభుత్వ, అటవీ భూముల ఆక్రమణ

**కడప, ఫిబ్రవరి 20 (క్విక్ టు డే న్యూస్):**



వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యుల ఎస్టేట్ భూములపై అధికారుల బృందం సర్వే చేపట్టింది. ప్రభుత్వ, అటవీశాఖ భూములను ఆక్రమించారనే అభియోగాలపై సమగ్ర సర్వే నిర్వహించారు. వైఎస్ఆర్ జిల్లా సీకే దిన్నె మ ండ ల ంలో చిత్తూరు`కర్నూలు జాతీయ రహదారి పక్కన ఉన్న భూముల్లో రెవెన్యూ, అటవీశాఖ, ల్యాండ్ సర్వేయర్ల బృందాలు సర్వే చేపట్టాయి. సజ్జల కుటుంబానికి ఉన్న 146 ఎకరాల్లో 55 ఎకరాల వరకు అటవీ భూమి ఉన్నట్లు రెవెన్యూ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు.సజ్జల కుటుంబ సభ్యులైన సజ్జల సందీప్‌రెడ్డి 71.49 ఎకరాలు, సజ్జల జనార్దన్‌రెడ్డి 16.85 ఎకరాలు, వై.సత్యసందీప్‌రెడ్డి 21.46 ఎకరాలతో సహా సజ్జల విజయ కుమారి తదితరులకు మొత్తం 146.75 ఎకరాల భూమి ఉన్నట్లు లెక్కించారు. ఇందులో 55 ఎకరాల వరకు ప్రభుత్వ, అటవీ భూములను ఆక్రమించినట్లు గతంలో చేపట్టిన రెవెన్యూ సర్వేలో తేలింది. ఇందులో తమ శాఖ భూములు లేవని అటవీ శాఖ వాదిస్తోంది. రెవెన్యూ శాఖ మాత్రం ఉన్నట్లు రికార్డులు చూపిస్తోంది. సమగ్ర సర్వే చేసి హద్దులు గుర్తించాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో అధికారులు సర్వే చేపట్టారు.

## విదేశాలతో పోలిస్తే పెట్రో ధరలు మనవద్దే తక్కువ

### ఎపికి అనేక రంగాల్లో భారీగా కేటాయింపులు

### విజవాడ బడ్జెట్ రివ్యూలో కేంద్రమంత్రి హరదీప్ సింగ్ పూరి

**విజయవాడ, ఫిబ్రవరి 20 (క్విక్ టు డే న్యూస్):**




పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హరదీప్ సింగ్ పూరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. అలాగే పెట్రోలియం రేట్లు మిగతా దేశాలతో పోలిస్తే భారత్‌లో తగ్గాయన్నారు.. విజయవాడలో కేంద్ర బడ్జెట్ అవగాహన సమావేశానికి హాజరైన ఆయన.. ముందుగా మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను ఢల్లీ సీఎం ప్రమాణ స్వీకారంలో కలిసానన్నారు.. ట్రంప్ తన మార్క్ చూపించాలనుకున్నా డున్నారు.. ఢల్లీలో బీజేపీ సర్కార్ వచ్చింది.. బీహార్ లో కూడా గెలుస్తాం అని ధీమా వ్యక్తం చేశారు.. అయితే, కాంగ్రెస్ నేతల కామెంట్లపై స్పందించాల్సిన అవసరం లేదని హరదీప్ సింగ్ పూరి అన్నారు. 2022లో శ్రీకాకుళంలో నేచురల్ గ్యాస్ ప్రాజెక్టుకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు.. 2014 నుంచి మంచి నెట్‌వర్క్ ఏపీకి ఇచ్చాం.. శ్రీశైలం, సిహాచలం ఆలయాల అభివృద్ధికి ప్రసాద్ స్కీం కింద నిధులు ఇచ్చాం అని అన్నారు ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందజేస్తోందన్న ఆయన.. ఏపీకి డైనమిక్ సీఎం చంద్రబాబు ఉన్నారని ఉద్ఘాటించారు. ఆయన దూరదృష్టి, ముందుచూపుతో ఏపీని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. సీఎం, డిప్యూటీ సీఎం.. రాష్ట్ర ప్రజల క్షేమం, అభివృద్ధి కోసం వారు ఎంతో కష్ట పడుతున్నారని తెలిపారు. మోడీ 3.0లో ఇది పూర్తి బడ్జెట్.. 4వ అతి పెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదగనుంది..

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

శనివారం 22 ఫిబ్రవరి 2025

quicktodaynews.com



# నేతల విద్యుత్ పాపాలు.. ప్రజలకు షాపాలు!

మసిపూసి మారేడుకాయ చందంగా ఇప్పుడు విద్యుత్ వ్యవస్థ తయారయ్యింది. పట్టణం, గ్రామాల్లో విద్యుత్ కోతలతో రైతులు, సామాన్య ప్రజానీకం నిత్యం కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంది. అప్పుడే సమస్యలు తీరుతాయి. గత కెసిఆర్ ప్రభుత్వం నిరంతర విద్యుత్ పేరుతో ఊదరగొట్టింది. అప్పులు చేసి విద్యుత రంగాన్ని కుప్పచేసిన వారు ఇప్పుడు మొసలు కన్నీరు కారుస్తు న్నారు నిజానికి విద్యుత్ బిల్లులు, విద్యుత్ కోతలు ముందునుంచీ తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో వివిధ విద్యుత్ సమస్యలు వేధిస్తున్నాయి. గతంలో ప్రభుత్వాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించు కోలేదు.లోపాలు బయటకు రాకుండా... లోపాల వార్తలను ప్రచురించ కుండా కట్టడి చేయించింది. ఇప్పుడేమో గతంలో అధికారంలో ఉన్న పార్టీ గగ్గోలు పెడుతున్నది. విద్యుత్ అందక ఆందోళనలు చేసిన రైతులు అప్పుడూ ఉన్నారు.. ఇప్పుడు కూడా ఉన్నారు. ఇప్పుడు అవే వార్తలను బలంగా ప్రచారం చేస్తున్న తీరు గత పాలకుల దుర్నీతిని తెలియ చేస్తోంది. తెలంగాణలో బెటర్‌మెంట్ ఛార్జీలతో షాక్‌లు ఇచ్చారు. విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచేశారు. ఇక ఎపిలో వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించడంతో పాటు..విద్యుత్ కోతలు ఆందోళనకు గురి చేస్తున్నాయి.. ఛార్జీల పెంపు ఇప్పటికే తడిసి మోపెడు చేశారు. తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పినా నష్టాలను తట్టుకోలేని విధంగా తయారు చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు ఆందోళన కలిగించేలా ఉన్నాయి. వినియోగదారులకు దిమ్మతిరిగేల బిల్లులు వస్తున్నాయి. ఒక్కసారిగా వేల రూపాయల విద్యుత్ బిల్లులు చూసి వినియోగదారులు షాక్‌కు గురవుతున్నారు. కోలుకోలేని విధంగా విద్యుత్ చార్జీలు అప్పుడే పెంచేసారు.. విద్యుత్ వినియోగంలో పెరిగిన లోడ్‌కు సంబంధించి డెవలప్‌మెంట్ చార్జీల రూపంలో సెక్యూరిటీ డిపాజిట్‌లు వసూలు చేయడం వంటివన్నీ చేసేశారు. దీనిని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సవరించాల్సి ఉంది. కిలోవాట్ లోడ్ జీఎస్టీతో కలుపుకుని సుమారు రూ.1500 డెవలప్‌మెంట్ చార్జీలు వడ్డించినట్లు నాటి విద్యుత్‌శాఖ అధికారులు చెప్పారు. బాయిలకాడ మీటర్లు పెట్టమని చెబుతూ వచ్చిన కెసిఆర్..ఇలా గృహ వినియోగదారులపై ఎడాపెడా ఛార్జీలు వేసి ముక్కు పిండి వసూలు చేయించారు. ఘనత వహించిన పాలకుల కాలంలో వందల్లో వచ్చే బిల్లులు వేల రూపాయల్లో వచ్చాయి. వివిధ ఛార్జీల పేరుతో అదనపు బాదుడు సామాన్య, మధ్య తరగతి ప్రజలను షాక్‌కు గురిచేసాయి. వీటిని సవరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎపిలో కూడా జగన్ హయాంలో విద్యుత్ చార్జీల భారం మోపారు. వాటిని కూడా అధికారంలోకి వచ్చిన టిడిపి సవరించడం లేదు. ఇళ్లలో ప్రతినెల రూ.200 నుంచి రూ.500లోపు విద్యుత్ బిల్లులు వస్తుండేవి. డెవలప్‌మెంట్ చార్జీలు ఒక్కసారి మాత్రమే వస్తాయని అవి తప్పనిసరిగా కట్టాల్సి ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ భారం ఇప్పటికీ పడుతూనే ఉంది. ఇక ఎపిలో పరిస్థితి మరోలా ఉంది. పల్లెల్లో ఎప్పుడంటే అప్పుడు విద్యుత్ కట్ అవుతోంది. 9గంటల వ్యవసాయ విద్యుత్ అమలు కావడం లేదని రైతులు వాపోతున్నారు. విద్యుత్ కోసం రాత్రిళ్లు రైతులు పొలాల వద్ద పడిగాపులు పడుతున్నారు. లోడ్ పెరగడమే కారణం అంటున్న అధికారులు జిల్లాల్లో అనధికార విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో ... ఎప్పుడు పోతుందో తెలియక ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యంగా సమాచారం ఇచ్చేవారు లేకపోవడం తో విద్యుత్ మోటార్ల వద్ద రైతులకు కాలం గడుపుతున్నారు. వేసవి ప్రారంభం కాకుండానే ఇలా ఉంటే మున్ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల కాలం కావడంతో పట్టించుకునే వారు కరువయ్యారు. చిన్న పరిశ్రమలకూ విద్యుత్ కష్టాలు తప్పడం లేదు. పూర్తిస్థాయిలో వరిసాగుకు నీరు అందటం లేదు. రాత్రిపూట ఫీడర్లు, సబ్‌స్టేషన్ల వారీగా కరెంటు ఇవ్వడంతో రైతులు వంతుల వారీగా రాత్రిపూటే పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇకపోతే గ్రామీణ ప్రాంతాల్లో అనధికార విద్యుత్ కోతలను అమలు చేశారు. ముఖ్యంగా విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగిన సందర్భాల్లో గృహ విద్యుత్ వినియోగదారులకు సాయంత్రం, రాత్రి సమయాల్లో గంటనుంచి రెండుగంటల పాటు అనధికార కోతలు విధిస్తున్నారు. విద్యుత్ లోడ్ పెరిగిన సమయంలో అందుకు అనుగుణంగా డివిజన్ల వారీగా కోతలు విధిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ కోతలు మరింత పెరిగే అవకాశముందని అధికార వర్గాల సమాచారం. వ్యవసాయ సర్వీసులకూ గంటనుంచి రెండు గంటలపాటు అనధికార కోతలు అమలు చేస్తున్నారు. వ్యవసాయ అవసరాలకు పగటిపూట 9 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్న ప్రభుత్వ ప్రకటనలు క్షేత్రస్థాయిలో అమలు కావటం లేదు. పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండటం లేదని చెబుతున్నప్పటికీ చిన్నతరహా పరిశ్రమలకు కోతల బెడద తప్పటం లేదు. దీనితో రైతులకు తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదు. రబీలో మొక్కజొన్న, జొన్న పంటలూ అధికంగా సాగు చేస్తున్నారు. ఈ పరిస్థితిలో 5గంటలకే కుదిస్తే ఎలాగని రైతులు మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతంలో 5 గంటల నుంచి 8 గంటలపాటు విద్యుత్ కోత విధిస్తున్నారు. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. వ్యవసాయపంపు సెట్లకు ఉదయం 9గంటల విద్యుత్ సరఫరా చేయాల్సివుంది. అది సక్రమంగా అమలు కాకపోవడంతో మొక్కజొన్న, తెల్లజొన్న, అపరాల సాగుకు వ్యయ ప్రయాసలకోర్చి నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. పట్టణ ప్రాతాల్లో రోజుమార్చి రోజు ఏదో ఒక ప్రాంతంలో విద్యుత్ లైన్ల మరమ్మతులు చేస్తున్నారు. దీనితో ఐదు గంటలపాటు సరఫరా నిలిపివేస్తున్నారు. వేసవి ప్రారంభం ముందే కోతలు మొదలయ్యాయని ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## నాలాల విస్తరణకు రాజకీయ గ్రహణం?

### భారీ లక్ష్యాన్ని నీరుగారుస్తున్న స్వార్థం





**హైదరాబాద్, ఫిబ్రవరి21 (క్విక్ టుడే న్యూస్):** రాజధానికి పెనుముప్పుగా పరిణమించిన నాలాల విస్తరణకు కొంతమంది ప్రజా ప్రతినిధులే అడ్డంకిగా తయారయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. పెద్ద నాలాలను విస్తరించడం వల్ల నగరంలో ఎంత వర్షం పడినా ఒక్క ప్రాంతానికి ముంపు ముప్పు లేకుండా చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఇటీవల హైడ్రా చర్యలను ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యతిరేకించిన విషయం తెలిసిందే. దీనికి అనుగుణంగా సర్వే పూర్తయినా ఇంతవరకు విస్తరణ పనులు మొదలు కాలేదు. ఆక్రమణలతో ప్రవాహ సామర్థ్యం తగ్గి వర్షాకాలంలో ఆ నీరంతా కాలనీలను ముంచెత్తుతోంది. రాజకీయ ప్రయోజనాలను ఆశించి కొందరు అడ్డు తగలడంతో ముంపు ఇబ్బందులను తెచ్చిపెడుతున్నారు. ఫలితంగా ఆస్తి నష్టంతోపాటు అనేకమంది నిరాశ్రయులుగా మారుతున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో నాలాల వ్యవస్థను గాడిలో పెడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందుకు అనుగుణంగా నాలాల ఆక్రమణలపై సర్వేకు ఆదేశించారు. నాలాలను చాలా వరకు విస్తరిస్తే భవిష్యత్తులో ముంపు ఇబ్బంది ఉండదన్న భావనలో అధికారులకు తగు సూచనలు చేసి ప్రణాలికలు రూపొందించారు. వచ్చే వర్షాకాలం నాటికైనా కొన్ని నాలాలపై ఆక్రమణలను తొలగించి విస్తరించపోతే మళ్లీ నగరానికి ముంపు ముప్పు తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే నగరంలోని కొంతమంది ప్రజాప్రతినిధులు పది అడుగుల మేర విస్తరిస్తే వేలాది ఆక్రమణలను తొలగించాల్సి వస్తుందని, అదే జరిగితే ఆమక్రణదారుల నుంచి తీవ్రమైన ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని చెబుతున్నారు. ఆక్రమణలు తొలగించకుండా నాలాలు విస్తరించకుండా ప్రస్తుతమున్న నాలాల్లో లోతుగా పూడిక తీస్తే సరిపోతుందని వీరి వాదనగా ఉంది. ఆక్రమణల తొలగింపు మొదలుపెడితే ప్రజల నుంచి పెద్దఎత్తున ఒత్తిడి వచ్చే అవకాశం ఉందని వీరు భయపడుతున్నారు. అందుకే విస్తరణకు మోకాలడ్డు తున్నారు. ప్రజాప్రతినిధులు ఒత్తిడితో నాలాల ఆక్రమణ తొలగింపు విస్తరణ వేగంగా ముందుకు వెళ్లడం లేదు. ఎలాగూ నిధులు సమస్య ఉంది కాబట్టి నాలాల్లో పూడిక తొలగింపుపైనే మహానగరపాలక సంస్థ అధికారులు దృష్టి పెట్టారు. ఈ నాలాలపై దాదాపు 12 వేల వరకు ఆక్రమణలు ఉన్నాయని తేల్చారు. వర్షపు నీరు వెళ్లేందుకు ఉన్న కాలువలన్నీ మురుగు నాలాలుగా మారిపోయాయి. గతంలో వర్షాకాలంలో నిజాంపేట, బాచుపల్లి, బండారి లేఅవుట్, నాచారం, ఆల్విన్ కాలనీ తదితర అనేక ప్రాంతాలు ముంపు నీటిలో చిక్కుకున్నాయి. వీటిని ఎంతమేర విస్తరించాలన్న దానిపైనా సర్వేలో గుర్తించి అందుకు అనుగుణంగా మార్కింగ్ చేశారు. ప్రస్తుతం నగరంలో పడే వర్షం నీటినీ పరిగణనలోకి తీసుకుని ఈ నాలాలను కనీసం పది అడుగుల మేర అదనంగా విస్తరించాల్సిందేనని నిపుణులు తేల్చి చెప్పారు. లేని పక్షంలో భారీ వర్షాలొస్తే అనేక కాలనీలు ముంపు నీటిలో ఉండాల్సిందేనని తేల్చి చెప్పారు.

## స్మార్ట్ మీటర్ల ముప్పు పొంచే ఉంది

### మండిపడుతున్న లెఫ్ట్ పార్టీల నేతలు






**విజయవాడ, ఫిబ్రవరి21 (క్విక్ టుడే న్యూస్):** ఒక్కోసారి విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గుల వల్ల గృహోపకరణాలు పాడైపోతున్నాయి. అనధికార విద్యుత్ కోతలపై వినియోగదారులు విద్యుత్ కార్యాలయాలకు, ఫీజ్ కాల్ ఆఫీసుకు ఫోన్‌చేసినా సరైన సమాధానం రావడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోజూ 2 నుంచి 3 గంటలపాటు విద్యుత్ కోతలు విధిస్తున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా అనధికార విద్యుత్ కోతను విధిస్తున్నారు. పగటిపూట నాలుగైదు దఫాలే కాకుండా రాత్రి కూడా గంటలపాటు విద్యుత్ కోత ఉంటోందని ప్రజలు వాపోతున్నారు. పేదలకు విద్యుత్ సబ్సిడీ ఎత్తివేయాలనే దుర్మార్గపు కుట్ర ఇందులో దాగి వుందని లెఫ్ట్ పార్టీలు ఆరోపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం మేరకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పంపులకు విద్యుత్ మీటర్లు ఇప్పటికే రాష్ట్రమంతా బిగిస్తున్నా...టిడిపి వచ్చాక దీనిపై స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ రాబోయే కాలంలో ఉండదు. రాష్ట్ర ప్రభుత్వం మీటర్లు బిగించినా ప్రభుత్వమే విద్యుత్ ఛార్జీలు భరిస్తుందనే మాటలు ఎంతో కాలం చెల్లవు. విద్యుత్ ఉత్పత్తి చేసే జెన్‌కోలు, డిస్కంల ప్రయివేటీకరణ జరిగితే దాని దుష్ఫలితాలు తీవ్రంగా ఉంటాయని లెఫ్ట్ నేతలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ప్రయివేటీకరణ విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇదిలావుంటే నెల్లూరు జిల్లాలోని శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ అత్యాధునికమైన సూపర్ క్రిటికల్ సాంకేతిక నైపుణ్యంతో నడుస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని జెన్‌కో సంస్థ ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేస్తున్నది. మరో 800 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో యూనిట్ 3 నిర్మాణం 90 శాతం పూర్తి అయ్యింది. దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్‌కు నష్టాలు వస్తున్నాయనే పేరుతో ప్రయివేటుకు అప్పగించాలనడం దారుణం అని ప్రజలు, విపక్షాలు విమర్శిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బొగ్గు కొరతను సృష్టించి నష్టాలు వస్తున్నాయని నెపం వేస్తున్నదని టిడిపి ఆరోపిస్తోంది. ప్రభుత్వం తరపున డిస్కంలు ఇచ్చే ఆర్డర్‌ను బట్టి విద్యుత్ ఉత్పత్తి చేయాలి. ప్రైవేటీకరణ కారణంగా ప్రజలపై రాబోయే కాలంలో భారాలు తీవ్రంగా పడతాయని విమర్శలు ఉన్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో గతంలో పంచాయతీలకోసం కొనుగోలు చేసిన మోటర్లు, పంపుసెట్లు మాయం చేశారని.... వీటిని రికవరీ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంలో అధికారులు చాలా నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు సకాలంలో మరమ్మతులు చేయకపోవడంతో రైతులు పంటలను నష్టపోవాల్సి వస్తోందన్నారు.

## వలసలు నివారించి ఉపాధి కల్పించాలి



**చిత్తూరు, ఫిబ్రవరి21 (క్విక్ టుడే న్యూస్):** వలసల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని వామపక్షాలు మండపడుతున్నాయి. కాలనీల పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీలను ఊరికి దూరంగా పంపడం అన్యాయమంటూ పలువురు ప్రజాప్రతినిధులు అధికారుల తీరుపై అగ్రహం వ్యక్తం చేశారు. కరువు కారణంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారని... ప్రస్తుతం వృద్ధులు, విద్యార్థులు మాత్రమే ఇళ్ల వద్ద మిగిలారని పలువురు నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంతటి దారుణ పరిస్థితులు నెలకొన్నా ఉపాధి కల్పనకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అడవుల్లో, చెరువుల్లో స్థలాలు చూపుతున్నారని... అలాంటి చోట్ల వారెలా కాపురం చేస్తారని అధికారులను నిలదీశారు.ఎస్సీ, ఎస్టీ, బీసీలను ఊళ్లకు దూరంగా పంపడం అన్యాయమన్నారు. గ్రామానికి కనీసం 20 నుంచి 30మంది దాకా అర్హులున్నా... కేవలం ఐదారు మందిని మాత్రమే అర్హుల జాబితాలో చేరుస్తున్నారని అన్నారు. స్థలాల కేటాయింపు, అర్హుల ఎంపిక విషయంలో అధికారుల తీరు కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో రచ్చలు జరుగుతున్నాయన్నారు.

## శ్రీకాళహస్తిలో శివరాత్రి ఏర్పాట్లు



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి21 (క్విక్ టుడే న్యూస్):** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొలువుదీరిన వాయులింగేశ్వరుడు మహా శివరాత్రి ఉత్సవాలు త్వరలో ప్రారంభంకానున్నాయి. ఇందుకు అనుగుణంగా ఆలయ అధికారులు జోరుగా ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీకాళహస్తిలో శివరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని చలువపందిళ్లు, మంచినీటి సరఫరాకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీనికితోడు స్వామి దర్శనానికి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. ఇదిలావుంటే భక్తుల పాలిట భూకైలాసంగా విరాజిల్లే శ్రీకాళహస్తీశ్వరాలయంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయం లోపల, ఆవరణలో కళాకారులు తీర్చిదిద్దిన రంగవల్లులు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ప్రధాన ఆలయం, గోపురాలకు చేసిన విద్యుద్దీపాలంకరణలు ఆకట్టుకుంటున్నాయి. జ్ఞానప్రసూనాంబిక అతిథిగృహ సమీపంలోని దుకాణ సముదాయ గోడకు వేసిన చిత్రాలు అబ్బురమనిపిస్తున్నాయి. విభిన్నరకాల నృత్య భంగిమలున్న ఈ చిత్రాలు అందరినీ కట్టిపడేస్తున్నాయి. ఇక్కడే శ్రీకాళహస్తి క్షేత్ర విశిష్టతను ప్రతిబింబించే చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆలయంలోని పలు ప్రదేశాలను కూలీలు నీటితో శుభ్రం చేస్తున్నారు.